క్లుప్తంగా

మంత్రి 'కొప్పుల' కు నాయకుల కృతజ్ఞతలు



మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

ధర్మారం: మండలంలోని కటికెనపల్లి, ఎర్ర గుంటపల్లి గ్రామాల్లో యాదవ సంఘం భవన నిర్మాణాలకు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను శుక్రవారం కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో యాదవ సంఘం నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కటికెనపల్లి సర్పంచ్ కారుపాకల రాజయ్య, యాదవ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గోదావరిఖని: బండి సంజయ్ అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ శుక్రవారం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సీఎం కేసీఆర్‌కు జ్ఞానోదయం కల్పించాలని కోరారు. దేశంలో రాజ్యాంగం నడుస్తుంటే కల్వకుంట్ల ఫ్యామిలీ మరో రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్, దుబాసి లలిత, జక్కుల నరహరి, పిడుగు కృష్ణ, సోమారపు లావణ్య, అరుణ్‌కుమార్, మాతంగి రేణుక,బూడిద రమేశ్, బుసపాక సంతోష్, బుంగ మహేశ్, చక్రవర్తి డేవిడ్‌రాజ్, మామిడి రాజేష్, మామిడి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో అండగా నిలవాలి



మహిళలతో మాట్లాడుతున్న శ్రీదేవి

రామగిరి: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభావిత, పరిసర గ్రామాల్లో ఉచితంగా అందిస్తున్న వృత్తి ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని ఆర్జీ–3 ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు తన్నీరు శ్రీదేవి సూచించారు. సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఓసీపీ1 విస్తరణ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామం మండలంలోని నాగేపల్లి, సెంటినరీ కాలనీలోని సేవా భవన్‌లో మహిళలకు ఉచితంగా అందిస్తున్న టైలరింగ్ శిక్షణా తరగతులను శుక్రవారం సందర్శించి మాట్లాడారు. స్వయంఉపాధి పథకాలతో పలు రకాల కోర్సులు నేర్చుకుని ప్రతి మహిళా తమ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో డీవైపీఎం కావూరి మారుతి, సేవా కోఆర్డినేటర్ ఆర్. లక్ష్మణ్ శిక్షకులు సుధా, సంధ్య, సరస్వతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు మక్కాన్‌సింగ్ ఇఫ్తార్



ఇఫ్తార్ విందులో ముస్లింలు

రామగుండం: రంజాన్ ఉపవాస దినాలు పురస్కరించుకుని శుక్రవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ ఠాకూర్ రామగుండం ముస్లింలకు స్థానిక 327 యూనియన్ కార్యాలయ ప్రాంగణంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో 327 యూనియన్ అధ్యక్షుడు బొద్దు యాదగిరి, రహీం, చెర్రీ, రమేశ్, శంకర్, విజయ్, అయూబ్‌ఖాన్, ఇమామ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీటీఆర్‌కు నివాళి

జ్యోతినగర్:సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు, కామ్రేడ్ బీటీ రణదీవే 33 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎన్టీపీసీ సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రణదీవే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి రామాచారి మాట్లాడుతూ బీటీఆర్ కార్మికవర్గాల ఐక్యత కోసం ఎనలేని కృషిచేశారన్నారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, కాదాసి మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యనగర్‌కు 'హైటెన్షన్' విముక్తి

- ఎన్నో ఏళ్లుగా కాలనీవాసుల ఎదురుచూపులు
- నిర్మాణాలకు అడ్డంకిగా విద్యుత్ తీగలు
- నేడు హైటెన్షన్ విద్యుత్ తీగల తొలగింపు



అయోధ్యనగర్ కాలనీలో ఇళ్ల మీదుగా హైటెన్షన్ విద్యుత్ తీగలు

రామగుండం: ఎన్నో ఏళ్లుగా హైటెన్షన్ విద్యుత్ తీగలతో ఇబ్బందులు పడుతున్న కార్పొరేషన్ పరిధిలోని అయోధ్యనగర్ వాసులకు నేడు హైటెన్షన్‌ తొలగనుంది. ఐదు దశాబ్దాల క్రితం ఆనాటి ఏపీ పవర్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ విద్యుత్ తీగలు ఉండేవి. పవర్‌హౌస్ మూతపడిన తర్వాత ప్రస్తుత అయోధ్యనగర్‌లో డిస్ట్రిబ్యూషన్ విద్యుత్ తీగలు తొలగించలేదు. కాలక్రమేణా అయోధ్యనగర్ కాలనీగా అవతరించడంతో కాలనీలో గృహ నిర్మాణాలు పెరిగిపోవడంతో ప్రతీ ఒక్కరి గృహాలపై విద్యుత్ తీగలు, కాలనీలోని అంతర్గత రహదారులకు అంతరాయంగా టవర్లు ఉండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ విషయమై కాలనీవాసులు ఏళ్ల తరబడి డిస్ట్రిబ్యూషన్ అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రస్తుత కార్పొరేటర్ కౌశిక లత ప్రత్యేక చొరవ తీసుకుని ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో మూడు నెలల క్రితం అధికారుల బృందం క్షేత్రస్థాయి పర్యటన చేపట్టి కాలనీలో అడ్డంకిగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలను, టవర్లను పరిశీలించారు. అనంతరం స్థానిక ట్రాన్స్‌ ఏఈ బేతి దామోదర్‌రావు ప్రత్యేక నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించారు. దీనిపై సంబంధిత అధికారులు హైటెన్షన్ విద్యుత్ తీగల తొలగింపుకు అనుమతులు జారీ చేశారు. అధికారుల నిర్ణయం పట్ల అయోధ్యనగర్ కాలనీ, చుట్టు పక్కల కాలనీవాసుల్లో సర్వత్రా హర్షాతిరేకం వ్యక్తమవుతుంది.

లక్షలాది రూపాయల విలువ చేసే రాగి తీగలు



అయోధ్యనగర్ కాలనీ మధ్యలో టవర్లు, ఇళ్లపైన వినియోగంలో లేని హైటెన్షన్ విద్యుత్ తీగల విలువ లక్షల్లో ఉంటుంది. ఇన్నేళ్లుగా అధికారులు తొలగించక పోవడంతో కాలనీ అభివృద్ధికి అడ్డుకట్టగా మారింది. ప్రస్తుతం తొలగించే హైటెన్షన్ విద్యుత్ తీగలు సంస్థకు లక్షలాది రూపాయల ఆదాయాన్ని సమకూర్చనున్నాయి.

– కుక్క గంగాప్రసాద్, కాలనీవాసి

అధికారుల సహకారం మరువలేనిది



కాలనీలో వినియోగంలో లేని హైటెన్షన్ విద్యుత్ తీగలతో అంతస్తుల నిర్మాణానికి అడ్డంకిగా మారింది. కొంతమంది ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులు కాలనీలో నివాసముంటుండడంతో వారికి సమస్య పూర్తిగా అర్థమైంది. సంబంధిత ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి హైటెన్షన్ తీగల తొలగింపునకు ఆదేశాలు జారీ చేయడం పట్ల కాలనీవాసుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

– కౌశిక లత, కార్పొరేటర్, 22వ డివిజన్

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొలగిస్తున్నాం



పట్టణంలోని అయోధ్యనగర్, క్రషర్‌నగర్, రామగుండం తహసీల్దార్ కార్యాలయం మీదుగా ఉన్న 66 కేవీ పాత విద్యుత్ లైన్ తొలగింపునకు ఆదేశాలు వచ్చాయి. శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేసి పాత విద్యుత్ లైన్లు తొలగించనున్నాం. ఫలితంగా అయోధ్య నగర్ వాసులకు కష్టాలు తీరనున్నాయి.

– బేతి దామోదర్‌రావు, ట్రాన్స్‌కో ఏఈ, రామగుండం

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు



మంథనిలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

మంథని: ఏసుక్రీస్తు తన ఆచరణీయమైన జీవితం ద్వారా సమస్త మానవాళికి సందేశం ఇచ్చాడని పాస్టర్లు అన్నారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా మంథనిలోని ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక సియోను చర్చిలో జరిగిన వేడుకల్లో విభేదాలు, తారతమ్యాలు లేకుండా మనుష్యులంతా ఒక్కటిగా కల్సి ఉండేందుకు ఏసుక్రీస్తు బోధనలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. వేడుకల్లో పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, కల్వల సామ్యెల్, మంథని నవీన్,చందు, దయారాజ్, మార్క్ గ్లాడాస్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

జూలపల్లి: గుడ్ ఫ్రైడే వేడుకలు మండలంలోని చర్చిల్లో క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు మధు, సాల్మన్,ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట, ఎలిగేడు, ముప్పిరితోట, సుల్తాన్‌పూర్, రాములపల్లి, ర్యాకల్ దేవుపల్లిగ్రామాలతోపాటు పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకల్లో పాస్టర్ జేమ్స్,సంఘపెద్దలు పేతురు, బాబు, లాజరు, రాజు,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ లోని క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో చర్చ్ కమిటీ సభ్యులు పూర్ణాకర్, దైవ సహాయం, అబ్రహం, దయాకర్, శ్యామ్యూల్, సుహాసిని, జ్యోతి పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు



ఇఫ్తార్ విందులో విజయరమణా రావు

సుల్తానాబాద్: ముస్లిం మైనార్టీలకు, వారి అభివృద్ధి అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని పీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్ డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడమే కాకుండా ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీలకు అండ ఉంటుందని అన్నారు.ప్రతి ముస్లీం కుటుంబం సుఖ,సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సి సత్యనారాయణ రెడ్డి, వేముల రామూర్తి ,పట్టణ అధ్యక్షుడు భుష్షవేన సురేష్ గౌడ్,గోపాగాని సారయ్య గౌడ్,సయ్యద్ మస్రత్, నూగిల్ల మల్లయ్య,మినుపాల ప్రకాష్ రావు,అంతటి అన్నయ్య గౌడ్,భూతగడ్డ సంపత్,కడర్ల శ్రీనివాస్, అక్బర్ అలీ, ఎండీ సర్వేర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతాం



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

సాక్షి,పెద్దపల్లి: పట్టణంలోని 18 వార్డు తెనుగువాడలో రూ.26 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రైయినేజీ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పెద్దమ్మతల్లి బోనాల సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సహకారంతో రూ. రెండు కోట్లతో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు కొలిపాక శ్రీనివాస్, సంధ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను దత్తత తీసుకుంటాం

సుల్తానాబాద్: ఒక్కొక్క డాక్టర్ ఒక్కొక్క గ్రామాన్ని దత్తత తీసుకుంటామని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఐఎంఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ ఐఎంఏ పిలుపుమేరకు 29 మంది డాక్టర్లకు గాను 26 గ్రామాలను దత్తత తీసుకున్నామని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరి ఇంటి ఆరోగ్యం పరిస్థితి తో పాటు హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వాసుదేవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమాకాంత్,జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తదితరులున్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రాయమల్లు



రాయమల్లు

రామగిరి: మండలంలోని నాగేపల్లికి చెందిన గొల్లపల్లి రాయమల్లును బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేంద్ర గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ కుల సంఘాలను ఏకతాటిపై తీసుకువచ్చి రానున్న రోజుల్లో బీసీల అభ్యున్నతి కృషి చేస్తానని, బీసీలకు అన్ని రకాల హక్కుల కోసం పోరాటం చేస్తానని రాయమల్లు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడికి, నాయకులకు రాయమల్లు కృతజ్ఞతలు తెలిపారు.

ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా రాజ్‌ఠాగూర్

గోదావరిఖని: విఠల్‌నగర్ క్లబ్ ఆటో యునియాన్ గౌరవ అధ్యక్షుడిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్‌ను ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షునిగా సురం మోహన్, ఉపాధ్యక్షులు కల్లగొర్ల శ్రీనివాస్, ఎండీ రజాక్, ప్రధాన కార్యదర్శి బర్ల కుమార్, కార్యదర్శిగా పూసనపల్లి కుమార్, కోశాధికారిగా పైడిపల్లి సంపత్‌ను ఎన్నుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. గ్రామానికి చెందిన విష్ణు దాటుతుండగా కరీంనగర్ నుంచి పెద్దపల్లి వైపునకు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి వెళ్లిన ఎస్సై ఉపేందర్‌రావు గాయపడ్డ ఇద్దరిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

హామీలు నెరవేర్చకుంటే గుణపాఠం తప్పదు

- టీపీసీసీ సభ్యుడు జెడ్పీటీసీ గంట రాములు యాద్



సంతకాలు సేకరిస్తున్న రాములు యాదవ్

ఓదెల: ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, నిరుద్యోగ, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న సీఎం కేసీఆర్‌కు గుణపాఠం తప్పదని టీపీసీసీ సభ్యుడు, జెడ్పీటీసీ గంట రాములుయాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ, నిరుద్యోగులకు భృతి పేరిట 2018లో గద్దెనెక్కి మోసం చేసిందన్నారు. రైతులకు రుణమాఫీ కాకపోవటంతో ఎన్‌పీఏ కావటంతో క్రాఫ్ లోన్లు రాక సతమతమవుతున్నారని ఆరోపించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ రైతులను నట్టేటముంచిందన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామని చెప్పి గద్దెనెక్కి తరువాత మొండిచెయ్యి చూపెట్టారన్నారు. రైతులు, నిరుద్యోగులతో సంతకాల సేకరణ చేపట్టి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ వేముల రాంమూర్తి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి మద్దెనవేని రవి, వేల్పుల ఐలయ్య, ముంజాల రాజేశం, నాయకులు గడిగొప్పుల సంతోష్, అట్టిపల్లి రాజు, ఆసరి మహేశ్, యూత్‌కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతం కోసమే ఆత్మీయ సమ్మేళనాలు



గుంపులలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

ఓదెల: గ్రామాల్లో బీఆర్ఎస్ బలోపేతం కోసమే ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని గుంపుల, రూపునారాయణపేట గ్రామాల్లో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమపథకాల గురించి నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. కార్యకర్తలు ప్రజాప్రతినిదులు ఐకమత్యంతో పార్టీ పటిష్టత కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకదేవి, రైతుసమన్వయ మండల చైర్మన్ కావటి రాజు, టీఆర్ఎస్వీ మండలఅధ్యక్షుడు మ్యాడగొని శ్రీకాంత్‌గౌడ్, సర్పంచులు చిరంజీవి, కొంరయ్య యాదవ్, ఎంపీటీసీ చిన్నస్వామి, ఉపసర్పంచ్ మహేశ్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మడ్డి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై రాజేశ్

సుల్తానాబాద్: జిల్లా కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పెద్దపల్లి ఎస్సై రాజేశ్ శుక్రవారం ప్రారంభించారు. వేసవికాలంలో ప్రయాణికుల సౌకర్యం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై వారిని అభినందించారు. కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జూలపల్లిలో ..

జూలపల్లి: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రంలోని మందోట వద్ద కాంగ్రెస్ నాయకుడు ఎండీ అతిక్ పాషా ఆధ్వర్యంలో మాజీ స్పీకర్, దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ జెడ్పీటీసీ పాటకుల నర్సయ్య శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఫకీర్,నాయకులు ఫజాలుల్లా, పర్శరాములు గౌడ్, చంద్రయ్య, ఉపేందర్, శ్రీనివాస్, శ్రావణ్, గణేశ్, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌కు సురేశ్‌రెడ్డి సన్మానం



బండి సంజయ్‌ను సన్మానిస్తున్న సురేశ్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ బెయిల్‌పై విడుదలైన సంధర్బంగా బండి సంజయ్‌ను శుక్రవారం కరీంనగర్‌లో పెద్దపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకుడు గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు.

బలగం సినిమా ప్రదర్శన



బలగం సినిమా వీక్షిస్తున్న గాంధీనగర్ ప్రజలు

సుల్తానాబాద్: పట్టణంలోని గాంధీ నగర్‌లో బలగం సినిమాను ప్రదర్శించారు. శుక్రవారం రాత్రి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో బలగం సినిమా వీక్షించారు. మానవ సంబంధాలు కొనసాగించేలా సినిమా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

రామగిరి:మండలంలోని కల్వచర్ల పరిధిలోని గోకుల్ నగర్(గొల్లపల్లి)లో గురువారం రాత్రి సర్పంచ్ గంట పద్మ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు. కనుమరుగు అవుతున్న మానవ సంబధాలను గుర్తు చేస్తూ మానవ విలువలను కళ్లకు కట్టినట్లు చూపించారని సర్పంచ్ అన్నారు.

సంక్షిప్త వార్తలు

'ఖని'లో బీజేపీ నాయకుల సంబరాలు

గోదావరిఖని: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ జైలు నుంచి విడుదల కావడాన్ని హర్షిస్తూ గోదావరిఖనిలో బీజేపీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక మెయిన్ చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, సోమారపు లావణ్య, సోమారపు అరుణ్‌కుమార్, దుబాసి లలిత, కాసిపేట శివాజీ, మాతంగి రేణుక ,క్యాతం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి

మంథని: పట్టణంలో ఈనెల 9న నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండేల మారుతి కోరారు. శుక్రవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్వర్, మేడగోని రాజమౌళి, రామగుడు మారుతి, తాటి బుచ్చయ్య,రమేష్, తదితరులు ఉన్నారు.

ముగిసిన శ్రీ లక్ష్మీ నరసింహుని బ్రహ్మోత్సవాలు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలు,జాతరతో ముగిశాయి. మార్చి 29న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ముతవల్లీ బృందం అర్చకులు, శ్రీలక్ష్మీ సమేత నరసింహునికి వేద మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా కొనసాగించారు. చేశారు. జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించారు. కార్యక్రమాలను ఇన్‌చార్జి ఈవో సదయ్య, దేవాదాయ శాఖ జేఏ జితేందర్,అలయ ధర్మకర్తలు, జూలపల్లి పోలీసులు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా సాగేందుకు విశేషంగా కృషి చేశారు. జాతర విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి సర్పంచ్ కంకణాల భారతి జ్యోతిబసు కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

రామగిరి:సెంటినరీకాలనీలోని మసీద్‌లో శుక్రవారం సెంటినరీకాలనీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈసందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ రంజాన్ పండుగ సర్వమత సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మెల్మూరి శ్రీనివాస్, డైరెక్టర్లు గంట వెంకట రమణారెడ్డి, టీవీ సురేశ్ బాబు, చంద్రారెడ్డి, కొంక పోచయ్య, కణాధర్ రెడ్డి, ముస్లింలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

జ్యోతినగర్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఎన్టీపీసీలోని దీప్తి మహిళా సమితి (డీఎంఎస్) ధన్వంతరి ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధి ఉషాకుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి ఆరోగ్యం ఆరోగ్యకరమైన టౌన్‌షిప్ కోసం దీప్తి మహిళా సమితి కృషి చేస్తోందన్నారు. ఆరోగ్య సంరక్షణ సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ధన్వంతరి హాస్పటల్ మద్దతుతో డీఎంఎస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. వైద్య శిబిరంలో డీఎంఎస్ అధ్యక్షురాలు ఉషాకుమార్, సీఎంవో డాక్టర్ ఐ.లహరి, సీనియర్ స్పెషలిస్టు డాక్టర్ అర్చన సమ్వాల్, డాక్టర్ సౌమ్య జోషి, సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఉర్జస్వల దేశాయ్, వేముల పద్మశ్రీ, బి.సుహాసిని ఉన్నారు.

మోటార్ రంగ కార్మికులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

జ్యోతినగర్: దేశవ్యాప్తంగా కోట్ల రూపాయలు మోటార్ రంగం నుంచి ప్రభుత్వాలకు ఆదాయం రూపేనా ట్యాక్స్‌లు చెల్లిస్తున్న మోటార్ రంగం కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిసోతందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐ.కృష్ణ ఆరోపించారు. శుక్రవారం ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో యూనియన్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికరంగ సమస్యలపై అందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. రేపు నిర్వహించే రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశానికి అధికసంఖ్యలో డ్రైవర్లు, క్లీనర్లు హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ రామగుండం ఏరియా అధ్యక్షుడు నరేశ్, ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, రవి, రమణ, సలీం పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు బట్టసంచుల పంపిణీ

ఎలిగేడు: మండలంలోని నర్సాపూర్‌లో ఉపాధిహామి కూలీలకు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ పంపించిన బట్ట సంచులను శుక్రవారం కేసీఆర్ సేవాదళం నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య, మండల అధ్యక్షుడు బింగి రాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

సాక్షి,పెద్దపల్లి: పెద్దపల్లి మండలం కూనారం గ్రామానికి చెందిన రవికంటి నరేందర్ కోవిడ్‌తో మృతి చెందగా అతని కుమారుడు రవికంటి సాయి విఘ్నేష్‌కు చదువు కోసం శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో శ్లోకట్రస్టు ముంబై వారి సహకారంతో రూ.25 వేలు అందజేశారు. వచ్చే ఏడాదికి రూ.27,000వేలు ఇస్తామని, బాబుకు 18 ఏళ్ల వచ్చే వరకు ఇలాగే ఇస్తామని సతీశ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ సతీశ్ రెడ్డి, అధ్యక్షుడు సంపత్‌రావు, కొంకటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

ధర్మారం: మండలంలోని ఖిలావనపర్తి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని కమ్మరిఖాన్‌పేటకు చెందిన గుజ్జేటి రవికి తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. రవి కొంతకాలంగా ఆలయం సమీపంలో కుటుంబంతో ఉంటున్నాడు. అయితే రాత్రి ఆలయం వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా దొంగతుర్తికి చెందిన అలువాల చరణ్ బైక్‌పై అతివేగంగా వచ్చి ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడి రవిని కుటుంబసభ్యులు చికిత్సనిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.